కథానిక :

# ఇంద్రధనుస్సు

—అభినవ

ఆ లెటర్ని యింకా చదవాలనిపిస్తోంది రాగిణికి. నిన్ననే ఆత్మహత్య చేసుకోవాలనుకున్న తనకి, ఆ వుత్తరం కొండంత ఆశనిస్తోందని తనకే తెలీదు. జీవితానికి యింకా ఏదో అర్థముందనీ, దాని మహాత్మ్యాన్ని తెలుసుకోవాలనీ ఆ లెటర్లో ఏవేవో అక్షరాలు కన్పిస్తున్నాయి.

తలుపు దబేల్‌మంది.

'ఎవర్నించి ఆ వుత్తరం?' అనే కేక విన్పించింది. సింహం గర్జించినట్లు వుందా అరుపు.

'నా ఫ్రెండ్‌నించి' భయపడుతూ జవాబిస్తోంది రాగిణి.

'ఆడ ఫ్రెండా? మగ ఫ్రెండా?' అని అడిగారు భోజనం దగ్గర కూర్చుంటూ.

ఎలా చెప్పాలో తనకి అర్థంకాలేదు. ఆయన భోజనంలో మునిగిపోయారు.

'భోజనం చెయ్యలేదా?' అని కనీసం అడుగుతారని వూహించుకుంది. అలాంటి ప్రశ్నే రాలేదు. అవును రెండు దినాలయింది భోజనం మానేసి. ఒక్కసారైనా ప్రేమతో అడిగితే, భోజనం చేసేద్దామని వూహించుకుంది. కానీ అంత అదృష్టానికి తను నోచుకోలేదు. ఎంత మంచి సిద్ధాంతాలు తను చదివింది! స్త్రీ పురుషులు సమానులుగా జీవించాలనీ వారిమధ్య బానిసత్వమూ, నియంతృత్వమూ వుండకూడదనీ, ఏనాడో చదివిన ఆ విషయాలు గుర్తొస్తున్నాయి. తన జీవితం కూడా అలానే వుండాలని నిర్ణయించుకుంది తను. ఆదర్శవంతమైన వివాహ వ్యవస్థకి పునాది వెయ్యాలనుకొంది. ఈ బూర్జువా సమాజానికి చాలెంజ్‌గా తన బతుకు వుండాలనుకుంది. భర్త పాదసేవచేసే ఆడవాళ్ళంటే ఆనాడు తనకు ఎంత అసహ్యమో! పైగా వారికి ఏవేవో నీతులు బోధించేది.

గొప్ప గొప్ప సిద్ధాంతాల్ని అధ్యయనం చేస్తూ సాధారణ ఆడపిల్లల్లా పెళ్ళిచూపులకు ఒప్పుకుంది. వేశ్యలా ఆనాడు తనని తయారుచేశారు. రాబోయే మగజీవికోసమూ, ఆయన మెప్పుని పొందడానికోసమూ తనని బొమ్మలా అలంకరించారు తన బెదిరింపులూ, తన నీతులూ ఆనాడు పనిచెయ్యలేదు.

'ఏం చెయ్యాలి?' అనే ప్రశ్న తన మస్తిష్కంలో బయల్దేరింది. తన మనోభావాలు ఆనాడెంత పగిలిపోయాయో! అపుడే విరిసిన పూమొగ్గ తన సువాసనల్ని వెదజల్లే సమయాన్నే తనలో ఇముడ్చుకోడానికి కెరటాలు హోరున వస్తున్నట్లనిపించింది.

ఎవరికి చెప్పుకోవాలి తన ఆవేదనని!

తన జీవితమూ యాంత్రికంగా మారిపోతుందేమో!!

ఈ వ్యవస్థ కృత్రిమమనీ, యిందులో సహజత్వానికీ, ప్రేమకీ ప్రాముఖ్యత లేదనీ తనకు బాగా తెలుసు. కానీ జరగాల్సింది జరిగిపోయింది. కట్నం అనే ముద్దుపేరుతో ఆయన్ని లక్ష రూపాయలకి తను కొనేసింది. ఆయన అందమూ, హుందాతనమూ, ఆడంబరత్వమూ, ఉద్యోగమూ అన్నీ తన అమ్మ నాన్నలకి ఆనాడెంతగానే నచ్చిపోయాయి అన్నిటినీ మించి ఆయన ఆస్తిపరుడు.

'ఏమిటా ఆలోచన!' అనే కేక విన్పించింది.

తటాలున ఈ లోకానికి వచ్చింది రాగిణి.

'ఎక్కడ్నుంచి ఆ ఉత్తరం?' మరలా ప్రశ్నిస్తున్నాడాయన. ఆ ముఖంలో ప్రేమలేదు సహజీవి అనే భావన అంతకన్నా లేదు. కర్కశత్వం ఫెల్లుబుకుతోంది.

'నా ఫ్రెండ్ విశాల్‌నుంచి' అని నసుగుతూ జవాబు చెప్పింది.

'ఇది నీ మొగుడి కొంప నాకు తెలీకుండా మగాళ్ళతో స్నేహం చేసోకడానికి నువ్వు వేశ్యవి కావు'

ఆ మాటల్లో వ్యంగ్యధోరణి కనిపిస్తోంది.

ఛీ...ఎంత మాటంటున్నారు?

'నేను వేశ్యనా? మగవాళ్ళతో స్నేహం చెయ్యటం వేశ్య లక్షణమా?' అని అడగాలనుకుంది. కాని ఆ మాటని అనడానికికూడా ఓపికలేదు. వాదించడానికి తనకు శక్తి చాలడంలేదు. మాట్లాడే ఓపిక అంతకన్నా లేదు.

'నీలాంటి మూర్ఖురాల్ని పెళ్ళాడడం నా దురదృష్టం. ఇక్కడ ఒక్క క్షణంకూడా వుండకు. మీ అమ్మగారింటికి పో' అని కర్కశంగా అన్నాడా భర్త.

ఈమాట అనడం తనకి మొదటి సారికాదు. ఆమాటని ఓసారి పాటించింది కూడా. కానీ అక్కడా తనకి విలువ దొరకలేదు.

'భార్యాభర్తలమధ్య కలతలూ, గొడవలూ సహజం. భర్తకు కోపం రాకుండా ఆయనకు సరిపోయేటట్లు ప్రవర్తించుకోవాలమ్మా' అని తన నాన్న నీతి బోధనలు చేశారు.

అవును అనాదినించీ వస్తున్న సంస్కృతే యిది. ఆడది మగాడికి దాసోహం కావాలి. ఆయన భావాలకి సరిపోయేట్టు తను నడుచుకోవాలి. కుటుంబంలో కలతలు సహజం. పరువూ, సమాజమూ అంటూ తన అమ్మానాన్నలకు తను అక్కడ వుండటం వారికి నచ్చలేదు. తన ప్రవర్తన వారికి లోపంగా కన్పించింది.

ఆడదానికి యింత పంతం పనికిరాదు. అందుకే మరలా తనని ఈ కొంప లోనే తోసేశారు.

'ఇలాంటి వుత్తరాలు వస్తే నేను ఒప్పుకోను' అని విన్పిస్తోంది గట్టిగా.

'మగవాళ్ళతో స్నేహం చేస్కోకూడదా? ఆడవాళ్ళతోనే స్నేహం చేస్కోవాలనే రూలుందా?' అని అడిగింది రాగిణి.

'షటప్!' చెంప చెళ్ళుమంది. లెటర్ చింపేసి బయటికి దారి తీశారాయన.

నిజానికి తనకా ప్రశ్న వేసే స్తోమతా, ఆత్మాభిమానమూ లేనేలేవు.

'నాకింకా కొనవూపిరివుంది' అంటూ తన ఆత్మాభిమానం ఆ ప్రశ్నని అడిగేట్టు చేసింది. మనస్సు అంతరాల్లో ఎక్కడో దావకుండా మిగిలిపోయిన 'సిద్ధాంతం' తనని వూరుకోనియ్యలేదు.

చిరిగి పోయిన కాగితం ముక్కల్ని ఏరుతూంది. నోట్ల కట్టలు తనముందు విసిరేసినా తను ఏరుకోదు. కాని, అవి నోటు కాగితాలు కావు. అది విశాల్ లెటర్. తన జీవితానికి యింకా ఎదో అర్థం వుంది. ధైర్యాన్ని నూరిపోస్తుంది ఆ లెటర్. అవి వుత్తరం ముక్కలు కావు. తనలో చిరు ఆశని రేపే జ్యోతులు, అందులో ఏదో వెలుగుంది. ఏ మనుషులూ యివ్వని ఏదో వెలుగు ఆ లెటర్లో కనిపిస్తోంది.

కనుకొలకుల్నించి కన్నీరు ప్రవహిస్తోంది.

'ఆడదాన్ని శాసించే హక్కు ఎవడిచ్చాడ్రా?' అంటూ ఏదో గీతం తన హృదయంలో రొద చేస్తోంది.

ఆ అవమానాన్ని భరించలేక పోతూంది

ఆ ఉద్వేగాల్ని అణచుకోలేక పోతూంది

ఆ ఆవేశానికి ఆనకట్ట వెయ్యలేక పోతూంది

అన్నీ కలిసిపోయాయి. ఆడదానికి ఏడుపే గొప్ప వరంగా ఆ కన్నీరు ప్రవహిస్తోంది.

'మీ స్త్రీ జాతి యింతే ఎందుకూ పనికిరాదు ఈ బూర్జువా సంస్కృతిని ఎదిరించలేరు.' అంటూ ఆ కన్నీరు పాఠాలు బోధిస్తున్నట్లుంది.

ఆ దెబ్బ తన శరీరానికి కాదు.

తన ఆత్మాభిమానానికి!

తన వ్యక్తిత్వానికి!

తన విజ్ఞానానికి!

ఎంత ఎడ్జస్ట్ చేసుకుంది తను ఈయన కోసం తన విజ్ఞాన సముపార్జననే మానుకుంది. పుస్తకాలంటే తనకి ఎంతో పిచ్చి. పుస్తకాల పురుగు అని తన స్నేహితురాళ్ళు అపుడు అనేవారు. పుస్తక పఠనంతోనే జీవితాంతమూ గడిపెయ్యాలని అనుకుంది. మంచి విజ్ఞానాన్ని సంపాదించి తను గొప్ప వ్యక్తిగా తయారవ్వాలనుకుంది. హ్యూమన్ సైకాలజీని అధ్యయనం చేసి ఆదర్శవంతమైన కుటుంబ వ్యవస్థకి పునాదులు వెయ్యాలనుకుంది. కథలూ, వ్యాసాలు రాస్తూ రచయిత్రిగా వెలగాలని కలలు కన్నది తను

కానీ తన విజ్ఞానం ఈయనకి ఏవగింపు. ఆయన ఈగో పిచ్చి ఒప్పుకోనియ్యలేదు. ఆయనకి స్నేహితులూ, అనుపులూ అంటే పరమ యిష్టం. గంటల తరబడి అనుక్కోడానికాయన పుస్తకాల్లో ఏమీలేదు. మనకన్నీ తెలిసినదే అనే సుపీరియారిటీతో విర్రవీగేవారాయన. డబ్బూ సెక్సూ తప్ప మరేమీ అవసరంలేదు. అందుకే ఆడది యింతగా అభివృద్ధి చెందటం ఆయనకి కంటగింపు.

ఈర్ష్య పడ్డారు.

అవమానించారు.

బాధ పెట్టారు.

బల ప్రయోగం చేశారు.

అలా అని తానేమో ఆయనకి వ్యతిరేకంగా వుండేదా? లేదు. ఆయనకోసం తను అన్నింటినీ మానుకుంది. తనసంసారం సౌఖ్యంగా వుండటానికి తన సిద్ధాంతాన్నే వదులుకుంది. ఏ గొప్ప సిద్ధాంతం సమస్త స్త్రీజాతికి బానిస సంకెళ్ళ నించి విముక్తి నిస్తుందో దానికే తను స్వస్తి చెప్పింది. సమస్త ప్రజానీకాన్ని చైతన్యవంతుల్ని చెయ్యటంలో తనకి ఓ పాత్ర వుందన్న నగ్నసత్యం రాగిణి మనస్సు నించి ఏనాడో తుడుచుకు పోయింది.

కానీ, జరిగిందేమిటి? ఏం ప్రయోజనముంది? ఆయన అప్పటికైనా తగ్గారా?

బహిష్టయితే యింటికి రాకూడదనీ, అది తమ సంప్రదాయాలకి విరుద్ధమనీ హితబోధ చేశారు తనకి పూజలూ, పునస్కారాలూ నచ్చకపోయినా, ఆయన కోసం చెయ్యాల్సి వచ్చేది.

డ్యూటీనించి వచ్చేటప్పటికి మల్లెపూలు పెట్టుకోమనేవారు తనని. అలంకరించుకోమనేవారు. ఆ సమయంలో పుస్తకం చదూతుంటే, తన ప్రిస్టేజికి భంగం కలిగినట్లు మండిపడేవారు. అయినా అవన్నీ చెయ్యటం తనకు నచ్చేది కాదు.

'ఇదిగో చూడండీ! నాకివన్నీ యిష్టంలేదు. ఆడది అలా అలంకరించుకోవటం వేశ్యతో సమానం మీకోసం నేనా వేశ్యపాత్రలో వుండలేను' అని ఖరా ఖండిగా జవాబిచ్చింది.

అంత గొప్పగా వాదించిన తను వాటన్నిటికీ తల వొగ్గాల్సి వచ్చింది. తనకి వుద్యోగం కూడా లేదు తను పెద్ద చదువులు చదివేస్తే, తన అభిప్రాయాలకను గుణంగా తయారవుతానేమో అని అమ్మా నాన్న స్థోమత వుండికూడా ఇంటర్మీడియట్‌వరకే చదివించారు. పెద్ద చదువులకోసం ఎంత మొత్తుకున్నా వినలేదు. పైగా వేగంగాపెళ్ళి చేసెయ్యకపోతే కట్నాల బడ్జెట్‌లో రేట్లుయింకా ఎంత పెరిగిపోతాయో అని వారి భయం.

తన ఆశయాలు ఏమై పోయాయో తనకే తెలీదు. తనెవరో తనే మరచి పోయింది.

'నావంట్లో బాగో లేదండీ' అని మొరాయిస్తున్నా, తన కామవాంఛకోసం తన శరీరాన్ని క్రూర మృగంలా ఆయన వాడుకుంటే, ఆ హృదయావేదన్ని భరించలేక పోయింది. స్త్రీ మనస్తత్వం ఏ మాత్రమైనా ఆయనకి తెలీదు.

కనుకొలకుల్నుంచి కన్నీరు ప్రవహిస్తోంది.

'ఆడదాన్ని శాసించే హక్కు ఎవడిచ్చాడ్రా?' అంటూ ఏదో గీతం తన హృదయంలో రొద చేస్తోంది.

ఆ అవమానాన్ని భరించలేక పోతూంది

ఆ ఉద్వేగాల్ని అణచుకోలేక పోతూంది

ఆ ఆవేశానికి ఆనకట్ట వెయ్యలేక పోతూంది

అన్నీ కలిసిపోయాయి. ఆడదానికి ఏడుపే గొప్ప వరంగా ఆ కన్నీరు ప్రవహిస్తోంది.

'మీ స్త్రీ జాతి యింతే ఎందుకూ పనికిరాదు ఈ బూర్జువా సంస్కృతిని ఎదిరించలేరు.' అంటూ ఆ కన్నీరు పాఠాలు బోధిస్తున్నట్లుంది.

ఆ దెబ్బ తన శరీరానికి తాదు.

తన ఆత్మాభిమానానికి!

తన వ్యక్తిత్వానికి!

తన విజ్ఞానానికి!

ఎంత ఎడ్జస్ట్ చేసుకుంది తను ఈయన కోసం తన విజ్ఞాన సముపార్జననే మానుకుంది. పుస్తకాలంటే తనకి ఎంతో పిచ్చి. పుస్తకాల పురుగు అని తన స్నేహితురాళ్ళు అపుడు అనేవారు. పుస్తక పఠనంతోనే జీవితాంతమూ గడిపెయ్యాలని అనుకుంది. మంచి విజ్ఞానాన్ని సంపాదించి తను గొప్ప వ్యక్తిగా తయారవ్వాలనుకుంది. హ్యూమన్ సైకాలజీని అధ్యయనం చేసి ఆదర్శవంతమైన కుటుంబ వ్యవస్థకి పునాదులు వెయ్యాలనుకుంది. కథలూ, వ్యాసాలు రాస్తూ రచయిత్రిగా వెలగాలని కలలు కన్నది తను

కానీ తన విజ్ఞానం ఈయనకి ఏవగింపు. ఆయన ఈగో పీడ్నీ ఒప్పుకోనియ్యలేదు. ఆయనకి స్నేహితులూ, అనుచరులూ అంటే పరమ యిష్టం. గంటల తరబడి అనుక్కొడ్డాయన పుస్తకాల్లో ఏమీలేదు. మనకన్నీ తెలిసినదే అనే సుపీరియారిటీతో ప్రవర్తించేవారాయన. డబ్బూ సెక్స్ తప్ప మరేమీ అవసరంలేదు. అందుకే ఆడది యింతగా అభివృద్ధి చెందటం ఆయనకి కంటగింపు.

ఈర్ష్య పడ్డారు.

అవమానించారు.

బాధపెట్టారు.

బల ప్రయోగం చేశారు.

అలా అని తానేమో ఆయనకి వ్యతిరేకంగా వుండేదా? లేదు. ఆయనకోసం తను అన్నింటినీ మానుకుంది. తనసంసారం సౌఖ్యంగా వుండటానికి తన సిద్ధాంతాన్నే వదులుకుంది. ఏ గొప్ప సిద్ధాంతం సమస్త స్త్రీజాతికి బానిస సంకెళ్ళ నించి విముక్తి నిస్తుందో దానికే తను స్వస్తి చెప్పింది. సమస్త ప్రజానీకాన్ని చైతన్యవంతుల్ని చెయ్యటంలో తనకి ఓ పాత్ర వుందన్న నగ్నసత్యం రాగిణి మనస్సు నించి ఏనాడో తుడుచుకు పోయింది.

కానీ, జరిగిందేమిటి? ఏం ప్రయోజనముంది? ఆయన అప్పటికైనా తగ్గారా?

బహిష్టయితే యింటికి రాకూడదనీ, అది తను సంప్రదాయాలకి విరుద్ధమనీ హితబోధ చేశారు తనకి పూజలూ, పునస్కారాలూ నచ్చకపోయినా, ఆయన కోసం చెయ్యాల్సి వచ్చేది.

డ్యూటీనించి వచ్చేటప్పటికి మల్లెపూలు పెట్టుకోమనేవారు తనని. అలంకరించుకోమనేవారు. ఆ సమయంలో పుస్తకం చదూతుంటే, తన ప్రిస్టేజికి భంగం కలిగినట్లు మండిపడేవారు. అయినా అవన్నీ చెయ్యటం తనకు నచ్చేది కాదు.

'ఇదిగో చూడండీ! నాకివన్నీ యిష్టంలేదు. ఆడది అలా అలంకరించు కోవటం వేశ్యతో సమానం మీకోసం నేనా వేశ్యపాత్రలో వుండలేను' అని ఖరా ఖండిగా జవాబిచ్చింది.

అంత గొప్పగా వాదించిన తను వాటన్నిటికీ తల వొగ్గాల్సి పడింది. తనకి వుద్యోగం కూడా లేదు తను పెద్ద చదువులు చదివేస్తే, తన అభిప్రాయాలకను గుణంగా తయారవుతానేమో అని అమ్మా నాన్న స్థోమత వుంటేకూడా ఇంటర్మీడియట్‌వరకే చదివించారు. పెద్ద చదువులకోసం ఎంత మొత్తుకున్నా వినలేదు. పైగా వేగంగాపెళ్ళి చేసెయ్యకపోతే కట్నాల బడ్జెట్‌లో రేట్లుయింకా ఎంత పెరిగి పోతాయో అని వారి భయం.

తన ఆశయాలు ఏమైపోయాయో తనకే తెలీదు. తనెవరో తనే మరచిపోయింది.

'నావంట్లో బాగో లేదండీ' అని మొరాయిస్తున్నా, తన కామవాంఛకోసం తన శరీరాన్ని క్రూర మృగంలా ఆయన వాడుకుంటే, ఆ హృదయావేదన్ని భరించలేక పోయింది. స్త్రీ మనస్తత్వం ఏ మాత్రమైనా ఆయనికి తెలీదు.

ప్రేమతో జరగాల్సిన ప్రకృతి సూత్రాలు ఈయన దృష్టిలో అతి జుగుప్సాకరమైన లక్షణాలకి దిగజారాయి. తనపై తేళ్ళూ, జెర్రెలు పాకుతున్నట్లనిపించింది. ఎన్నో సార్లు!

తరతరాల స్త్రీ జాతి దాస్య శృంఖాల్నుంచి విముక్తికోసం రోదిస్తోంది రాగిణి.

**'శత్రువుని ఎంత కాలమూ నయిస్తూ కూర్చుంటామో ఆ శత్రువు అంతే బలవంతమవుతాడు'** - ఆ లెటర్‌లోని ఆ వాక్యం తన హృదయాన్ని తొలిచివేస్తోంది. తన జీవితానికి అద్దంలా కన్పిస్తుంది ఆ వాక్యం.

అవును. తన భర్తకోసం అన్నీ సయించింది తను. అయినా లొంగలేదు. తను యిపుడు ఓ నిర్జీవి. ఒక్క విశాల్ తప్ప తనకు జీవంపోసేవి ఈ ప్రపంచంలో ఏమీలేవు.

విశాల్ - ఎంత గొప్ప వ్యక్తి! తననించి అయన ఏం కోరుకుంటున్నారు? తనంటే యిప్పుడు ఎవరికీ అవసరంలేదు, తనని ముద్దుగా పెంచి పెద్దచేసిన అమ్మా నాన్నలకే తనంటే అవసరం లేదు. వాళ్ళ బూర్జువా సంస్కృతులు వాళ్ళ కుమార్తెని కూడా దూరం చేస్తున్నాయి. కానీ, ఈయనెందుకు తన గురించి అంతగా పట్టించుకుంటున్నారు.

ఎలా ఆలోచించాలి?

ఏమిటి జీవితం?

జీవితానికి ఒకవైపు చీకటైతే మరోవైపు ఈ వెలుగేమిటి! ఈయన లెటరంటే తనకెందుకింత యిష్టం? ఈయనకి తనపై ఎందుకింత అభిమానం? ఈయనకి తనంటే ఇష్టముందని ఎందుకనుకోవాలి. ఈయనంటే తనకి కూడా యిష్టమేనా? కాకపోతే అన్ని విషయాల్లోనూ భర్తకి లొంగిపోయిన తను విశాల్ లెటర్ విషయంలో ఎందుకు లొంగడం లేదు? తనకు తెలీకుండానే తనకా అభిమానం ఎందుకొస్తోంది?

జీవితంగురించి ఓ వూహ ఏర్పడుతున్నప్పట్నుంచీ తనకు విశాల్‌తో పరిచయముంది. తనూ, విశాల్ కాలేజీలో చదువుకున్నాం. తను ఆర్ట్సు ఆయన కామర్స్.

చాలామంది స్టూడెంట్స్ లేడీస్‌కి బీటులు కొట్టే పనుల్లో బీజీగా వుండే వారు. కానీ, అయన మాత్రం ఏదో పుస్తకంలో మునిగివుండేవారు తనూ

ఆయనా కలిసి ఎంతోసేపు చర్చించుకునేవాళ్ళు. గొల్లుతో కూడిన బొంబై డైరక్షన్ పిక్చర్లంటే తను లైక్ చేసేది. ఆయన విమర్శించేవారు.

'నిజ జీవితంలో ఎలా వుంటామో, సినిమాలు కూడా అలానే వుండాలి. అవే నిజమైన సినిమాలు. వాట్నే మనం ఆహ్వానించాలి' అనే భావాయన. మొదట్లో ఆయన మాటలు తనకు నచ్చేవి కావు. కానీ వూహ తెలుస్తున్నకొలందీ ఆయన మాటల్లో వాస్తవం వున్నట్టే కనిపించేది.

ఆయనతో మాట్లాడానికి వెడితే ఒప్పుకొనేవారు కాదు.

'క్లాసు వుందా?' అని అడిగేవారు.

క్లాసు వుంటే క్లాసుకి వెళ్ళిపొమ్మనేవారు. అనవసరంగా సమయాన్ని వృధా చెయ్యొద్దనేవారు. ఆయన ప్రవర్తన తనకి అపుడు వింతగా అన్పించేది.

'ఏమిటీయన! మాట్లాడు' అని అనొచ్చు కదా! వెళ్ళిపొమంటున్నారేమిటి?' అనుకొనేది.

వీలు దొరికినపుడల్లా, దేశపరిస్థితులగురించీ, స్త్రీల పరిస్థితిగురించీ, రాజకీయాలు, చదువులూ అన్నీ మాట్లాడుకునేవాళ్ళు

నిజంగా విశాల్‌లో ఏదో సహజత్వం వుండేది స్త్రీ జాతి విముక్తి అంటూ ఆయన ఎన్నో చెప్పేవాడు నేటి బూర్జువా స్త్రీల్ని ఆయన అసహ్యించుకొనేవారు. తను గొప్ప వుదాత్తంగా తయారైపోవాలని ఆయన అభిలషించేవాడు.

అప్పటినించీ యిప్పటికీ పది సంవత్సరాలు గడిచిపోయాయి.

అదే అభిమానం.

అవే భావాలు

ఏమీ కోరుకోని ఆ...అభిమానంలో ఏ కోరికుందో తెలీదు.

దేన్నీ ఆశించని ఆ మూగ భావంలో ఏ ఆశ వుందో తనకి అర్థంకావడం లేదు. మనుషుల మధ్య సహజమైన సంబంధాలంటే యివేనేమో!

ఎంత మూర్ఖురాలు తను!

ఎంత అమాయకత్వం తనది!

స్త్రీ అభిప్రాయాలకీ, భావాలకీ విలువిచ్చి సమ సమాజ నిర్మాణానికి పునాదుల్ని వెయ్యాలనే విశాల్‌ని తను ఎందుకు అర్థం చేసుకోలేకపోయింది?

ఇప్పటికీ ఆయన పెళ్ళి చేసుకోలేదు.

అలాగని తన మూగ భావాల్ని తన ముందెపుడూ పెట్టలేదు. తను యిపుడు పరాయి వ్యక్తి సొత్తు అనీ, తన అభ్యుదయ భావాలు అన్నీ మంట గలిశాయని తెలిసినా ఆయనకి తనంటే ఎందుకంత యిష్టం?

స్వలాభం కోసం, అయన తన వివాహానికి అవాంతరాల్ని కలిగించలేదు.

తన స్వార్థం కోసం, తన కుటుంబంలో ఎలాంటి చిచ్చుల్ని పెట్టలే దాయన. కానీ ఐ లవ్ యూ అని బూర్జువాల్లా ఆయన తన ముందు ఎపుడూ చెప్పలేదు.

అయినా,

అవే భావాలు.

అవే ఆలోచనలు.

అదే అభిమానం.

తనంటే అతనికి ఎంతో యిష్టం.

ఎంత తప్పు చేసింది తను! అమ్మా నాన్నలకి భయపడిపోయింది. వివాహాన్ని ఎదిరిస్తే కొంపలు ఎంత మునుగుకు పోతాయో అని బెంపడింది.

తన ఆశయాల కనుగుణంగానే ముందుకురకడానికి ధైర్యం చాల్లే దామెకి.

ఏరీ! తన అమ్మా నాన్న లేరి? తన నికృష్టమైన బ్రతుకుని పరికించరేం? తన భావాలను ఆనాడు హేళన చేశారు. స్త్రీలకి అలాంటి భావాలు అవసరమే లేదని బోధించేవారు. మరి ఈ జీవితాలు యిలా ఎందుకేడుస్తున్నాయి?

ఈ బతుకులు యింత కంపుకొడ్తున్నాయెందుకు?

ఆలోచిస్తున్నకొలదీ భృకుటి ముడిపడుతుంది. కళ్ళలో ఓ రక్కసిలా కనిపిస్తున్నాడు భర్త.

తరతరాల ఈ మగజాతి నిరంకుశత్వాన్ని చీల్చి చెండాడాలనిపిస్తుంది.

చెంప చెళ్ళుమన్పించేలా కొట్టాలనిపిస్తోంది తన భర్తని.

ఆ దెబ్బ ఆయనకు కాదు

ఆయనలోని పురుషాధికారానికి!

ఈ విష సంస్కృతికి స్త్రీ జాతి దాసోహం.

కాదంటూ రుజువు చెయ్యాలనిపిస్తోంది తనకి

అవును తనకి భయంలేదు. తనకోసం విశాల్ వున్నాడు. తన్ని అసాంతం ప్రేమించే విశాల్ తన కోసం వున్నాడు.

తన జీవితానికి ఏం కావాలో అవి అక్కడే వున్నాయి. తన ఆత్మాభిమానానికి పూర్తి స్వేచ్ఛ అక్కడే వుంది.

అడుగంటిపోయిన ఆశయాలూ, చచ్చిపోయిన తన ఆత్మాభిమానమూ మరలా పైగెస్తున్నాయి

ఎన్నో ఏళ్ళతన బానిసత్వము నించి తను త్వరలో విముక్తి పొందబోతుంది.

తను చేతగాని దాన్ని కాదనీ, తన భావాలు ఈ సమాజానికి అవసరమైనవి కావనీ తను త్వరలో రుజువుచెయ్యబోతూంది.

ఇన్నాళ్ళూ ఆత్మ వంచనతో బతికినా ఆత్మాభిమానంపాళ్ళు మళ్ళీ పెరిగిపోతున్నాయి. ఇంక తనకు ఏ భయమూ లేదు.

వెచ్చని ఆనంద బాష్పాలతో ముఖం విప్పారింది.

ఏదో పెద్ద అగాధం నించి తను త్వరలో బయటికి వస్తున్నట్లనిపిస్తోంది. విఫని వీధుల్లో విహరిస్తున్నట్లనిపించింది.

ఆనంద డోలికల్లో పయనిస్తున్నట్లుంది

కొత్తగా రెక్కలొచ్చిన భావన కలుగుతుంది.

అదో దివ్యమైన అనుభూతి తనకి

తన అభ్యుదయ భావాలు తనకి అన్యాయం చెయ్యలేదు ఆ భావాలుండటం వల్లనే తను యిన్నాళ్ళూ ఆలోచించుకోగలిగింది. అవే లేనట్లయితే, తను కూడా సాధారణ స్త్రీల్లా భర్త పాదదాసి అయి వుండేది. పైగా అదే స్వర్గమనుకునేది.

కానీ, తన స్వర్గం యిదికాదు. యిది తనకి నరకం. మహా అగాధం. ఈ అగాధం నుంచి తను బయటపడుతోంది. స్త్రీ పురుషులు ఎంత సహజసిద్ధంగా బతకగలరో తను త్వరలో రుజువు చెయ్యబోతూంది. తనలో ఏదో అదృశ్య శక్తి అమాంతంగా ప్రవేశించినట్లుంది. ఇంద్రధనస్సు కనిపిస్తున్నట్లుంది.

తనలో నిరాశారేఖలు దూరంగా పారిపోతున్నాయి

భూమిపై తన కాళ్ళు నిలవడం లేదు.

ఏదో ఏదో చేసెయ్యాలనిపిస్తోంది తనకు!

తన మన్నుగడ కోసమూ, సమస్త ప్రజానీకాన్నీ దోపిడీ నించి విముక్తి చేసే మార్గంలో పయనించటం కోసం తనకు విశాల్ కావాలి.

లెటర్ స్టార్ట్ చేసింది.

కాగితంపై చెయ్యి పరుగులతో వురకలు వేస్తోంది. ఆత్మాభిమానమనే సిరాతో ఆ కలం నిరాఘాటంగా నడుస్తూంది.

ఆ కలాన్ని ఆపే శక్తి యీ ప్రపంచంలో యివ్వుడెవరికీ లేదు.